నేటి దినపత్రిక
18వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,4 జనవరి 2025 8 పేజీలు


## చదువుకున్న పాఠశాలను సందర్శించిన హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి



**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :** శుక్రవారం ఎమ్‌పి యుపిఎస్ పెదరావిగూడెం పాఠశాలను సందర్శించిన తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్‌టివి శ్రీనివాస అయ్యగారు. శ్రీనివాస దిస్వగ్రామం పెదరావిగూడెం అవడంతో మమకారం ఏమాత్రం తగ్గకుండా పాఠశాలలోగల మౌలిక వసతులను గమనించి విద్యార్థుల కోసం వెంటనే ప్రధానోధ్యాయురాలు సరోజ ను వసతుల గురించి అడిగి టాయిలెట్స్ కొరతగా ఉన్న విషయం తెలుసుకుని వెంటనే ఆర్థిక సహకారం అందించారు. తెలంగాణ ప్రధాన న్యాయమూర్తికి పాఠశాల సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు,స్థానిక సర్పంచ్ ,గ్రామస్థులు చిరుసత్కారంచేసి మెమొంటో అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్‌పియుపిఎస్ ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో
# మత్స్యకారులకు ప్రాధాన్యత

### మంత్రి డాక్టర్ నిమ్మల, ఎమ్మెల్యేలు నాయకర్, పితాని, కూటమి నేతలు





**నర్సాపురం,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో సాంప్రదాయంగా వృత్తి చేసుకునే వారికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక హైవే కళ్యాణ మండపంలో జరిగిన ఉమ్మడి పశ్చిమగోదావరి మత్స్య సహకార సంఘాల అధ్యక్షుని ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులుబొమ్మిడి నాయకర్అధ్యక్షత వహించారు. ఈ సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని,వారి అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య సహకార సంఘాల అధ్యక్షునిగా మైల వసంతరావుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సభలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారుల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నోసంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, కాపుకార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి

- తరువాయి 2లో..



## వేగవంతంగా జాతీయ రహదారి
# భూసేకరణ పనులు

**భీమవరం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎన్ హెచ్-165కి సంబంధించిన భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన పామర్రు-దిగమర్రు నేషనల్ హైవే-165 భూ సేకరణలో భాగంగా ఆరు కిలోమీటర్ల పరిధిలో ఆకివీడు మండలంలోని ఆకివీడు, దుంపగడప, అజ్జమూరు గ్రామాలకు చెందిన భూములకు సంబంధించి భూసేకరణ అధికారి, భీమవరం ఆర్డీవో తయారుచేసిన అవార్డులపై నేషనల్ హైవే అథారిటీ ఫైల్ చేసిన ఆర్బిట్రేషన్‌పై ఎన్. హెచ్ అధికారులతో, భూ యజమానులతో విచారణ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంలో భూ యజమానులకు పరిహారం అందజేసే విషయంలో అభ్యంతరాలను నమోదు చేయడం జరిగింది. భూ సేకరణ నిర్వహిస్తున్న మూడు గ్రామాలలో భూమికి సంబంధించిన కొలతలు, భూ యజమానుల పేర్లు

- తరువాయి 2లో..

## టెండర్ల దశకు చేరిన
# కాకినాడ- శ్రీకాకుళం పైప్ లైన్ ప్రాజెక్ట్



**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** కాకినాడ నుండి శ్రీకాకుళం వరకు (విశాఖపట్నం మీదుగా) సహజవాయువు పైప్‌లైన్ ప్రాజెక్ట్ పనులకు అడుగు ముందుకు పడింది. ఈ పైప్ లైన్ బాధ్యత తీసుకుని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని పెట్రోలియం, సహజవాయువు నియంత్రణ మండలి చైర్మన్ అనిల్ కుమార్ జైన్‌ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గత ఏడాది అక్టోబరు 21న స్వయంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో పాటు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ప్రాజెక్టు పురోగతికి సంబంధించి పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ మండలి కార్యదర్శి అంజన్ కుమార్ మిశ్రాలేఖ ద్వారా లిఖిత పూర్వకంగా గురువారం సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ పైప్ లైన్ ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, కాకినాడ నుండి శ్రీకాకుళం వరకు సహజ వాయువు పైప్‌లైన్ వేసే బాధ్యత గెయిల్‌కు ఇవ్వాలనే అభ్యర్థనను పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ మండలి పరిగణలోకి తీసుకుంది. తద్వారా ఇప్పటికే వేసిన పైప్ లైన్ ను ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీజీడీసీ స్వాధీనంచేసుకుంది. పైప్ లైన్ విషయంపై చర్చించిన బోర్డు 290 కి.మీల కోసం అధికారిక బిడ్డింగ్ ప్రక్రియను ప్రారంభించింది. జనవరి 17 న ప్రీ-బిడ్ కాన్ఫరెన్స్, ఏప్రిల్14లోపు బిడ్ సమర్పణకు, ఏప్రిల్ 16 సాంకేతిక బిడ్ ప్రారంభ తేదీతో పైప్ లైన్

- తరువాయి 2లో..

## అంబరాన్ని అంటిన ఎమ్మెల్యే చింతమనేని
# పుట్టినరోజు వేడుకలు







**పెదవేగి,మేజర్‌న్యూస్:**మీరు చూపిన ప్రేమాభిమానాలు ఎనలేనివని, ఎప్పటికీ మీ సేవకుడిగా మీ ఇంటిలో పెద్ద కొడుకుగా మీ ప్రతి కష్టంలో అండగా ఉంటాను. ఈ జీవితం ప్రజా సేవకే అంకితం అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అశేష జనాభిమానం నడుమ ఘనంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చింతమనేనికి శాలువాలు కప్పి గజమాలలు పూల బొకేలుతో సత్కరించారు. చింతమనేని జన్మదినాన్ని పురస్కరించుకుని ఏలూరు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్, ఎన్టీయార్ ట్రస్ట్, గుడ్ సమారిటన్ సంస్థల ఆధ్వర్యంలో

- తరువాయి 2లో..

# భారత మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** చింతలపూడి పట్టణంలో రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి,భారత మొదటి ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా మేడ బడి వద్ద సావిత్రి భాయి పూలే జ్యోతి రావ్ పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి చైర్మన్ మారుమూడి థామస్ నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ విద్య వ్యాప్తి కోసం 1848 లో మొదటి పాఠశాల స్థాపించి సమాజం లో మార్పు కోసం వితంతు వివాహం జరిపించిన మహనీయులు. జ్యోతి రావ్ పూలే సావిత్రి భాయి పూలే అన్నారు. ఈ మహనీయులను ఆదర్శంగా తీసుకుని సమాజంలో చెడును నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పండు ఉమా మహేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులపై విచారణ





**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** రెవిన్యూ గ్రామ సదస్సులో వచ్చిన ఫిర్యాదులపై విచారణ ప్రారంభించినట్లు తహసీల్దార్ యమ్.సుందర్రాజు చెప్పారు. శుక్రవారం మండలంలోని ఎర్రయిచెర్వు, పొదలడ గ్రామాల్లో దీర్ఘాలికంగా పొలం,పంటబోదె సమస్యలపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి ఎర్రయిచెర్వు గ్రామంలో నీటి వాడకం పంటబోదిలో మల్లించడం పై గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు పై ఇరువర్గాల సరిహద్దుల్లో పంట బోదే ఏర్పాటు చేసి ఒకరి వాడకం నీరు మరొకరి స్థలంలోకి వెళ్లకుండా ఇంకుడు కుంటలు త్రావ్వుకునేలా సూచించినట్లు చెప్పారు. పొదలడలో తల్లికి ఉన్న 30 సెంట్లు భూమి కొడుకులు వ్యవసాయం చేసుకుంటూ తల్లిని నిర్లక్ష్యం చేస్తుండంతో భూమి ని తల్లికి అప్పగించి ఆమె పోషణ ఇద్దరు చూసుకోవాలని సూచించినట్లు చెప్పారు కార్యక్రమంలో అధికారులు, గ్రామ సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహా సభలకు ఆహ్వానం




**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానికసర్‌సి.ఆర్.రెడ్డి పి.జి.కళాశాల డైరక్టర్‌డాక్టర్ వి.ఆర్.యస్ .బాబు యలమర్తి, యం.బి.ఏ ఆచార్యులు, డాక్టర్ తేర రాజేష్,సహాయ ఆచార్యులు, యం.ఉపేంద్రకు యు.టి.యఫ్ జిల్లా ఆడిట్ సభ్యులైన తేరప్రసాద్‌మాష్టర్ యు.టి.యఫ్. నూతన సంవత్సరం సందర్భంగా ఆవిష్కరించిన క్యాలండర్,డైరిని అందించారు. కాకినాడలో జరగబోయే యు.టి.యఫ్. స్వర్ణోత్సవ రాష్ట్రమహాసభలకు హాజరు కావా ల్సిందిగా ఆహ్వానపత్రికను అందిచడం జరిగింది.ఈసందర్భంగా డైరెక్టర్ వి.ఆర్.యస్. బాబు యలమర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించటంలో యు.టి.యఫ్. ప్రముఖ పాత్ర పోషిస్తుందని కొనియాడుతూ వారి నాయకత్వాన్ని అభినందనందించి, రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# 7,8,10 తేదీలలో విద్యుత్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యములో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాలు,రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణను స్థానిక సూపెరింటెండింగ్ ఇంజనీర్,ఆపరేషన్, విద్యుత్ భవన్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, జంగారెడ్డి గూడెం వారి కార్యాలయములలో ఈ నెల 7,8,10వ తేదీలలో హైబ్రిడ్ విధానములో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడునని ఏపీఇపిడిసి ఎల్ఎస్ఇ పి.సాల్మన్ రాజు తెలిపారు. 7,8- తేదిలో 'ఏ కన్వెన్షన్ సెంటర్, బృందావన్ కాలనీ, విజయవాడ',10 తేదిన 'కాన్ఫరెన్స్ హాలు, కమిషన్ ఆఫీస్ కర్నూలు" నందు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రత్యక్ష హాజరు ద్వారా,మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4:30గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తారని తెలియజేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రజాభిప్రాయ సేకరణలో విద్యుత్ నియంత్రణ మండలి ప్రతిరోజు అన్ని డిస్కంల టారిఫ్ ఫైలింగ్ కు సంబంధించిన సూచనలు, అభ్యంతరాలు వినడం జరుగుతుందన్నారు. ఈ ధరలపై సందేహాలు, సలహాలు సూచనలు ఇచ్చేందుకు వినియోగదారులెవరైనా పాల్గొనవచ్చునని, ఈమేరకు రిజిస్ట్రేషన్ కొరకు స్థానిక విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయములో(ఎస్.ఈ.ఆఫీస్) లేదా ఏదైనా విద్యుత్ డివిజనల్‌కార్యాలయములలో (ఈ.ఈ.ఆఫీస్) సంప్రదించాలనికోరారు.ప్రతిరోజు ముందు గా నమోదు చేసుకున్న వినియోగదారుల అభ్యంతరాలు విన్న తరువాత విద్యుత్ నియంత్రణ మండలి అనుమతితో నమోదు చేసుకోని వినియోగదారుల అభ్యంతరాలు వినడం జరుగుతుందన్నారు.

# 5న ఏలూరు సెక్షన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు మండలం,నార్త్ -ఏలూరు సెక్షన్ పరిధిలో ఉన్న 33/11కెవి అశోక్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11కెవి ఎస్‌పిఎంఫీడర్‌కు చెట్ల కొమ్మలు తొలగించుట, లైన్లకు మరమ్మతు చేయుటకు ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు అశోక్ నగర్ స్టేషన్ పరిధిలో గల ఫైర్ స్టేషన్ సెంటర్,కె.బి.సింగ్ రోడ్,కట్ట సుబ్బారావు వీధి ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ ఏలూరు కె.ఎం. అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్:** రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయిని దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వసుధ ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ శివకుమారి పర్యవేక్షణలో జరిగింది.

# కూటమి ప్రభుత్వంలో మత్స్యకారులకు ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

రామరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహననాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేగవంతంగా జాతీయ రహదారి భూసేకరణ పనులు

మొదటిపేజీ తరువాయి

తప్పొప్పుల సవరణ ఫిర్యాదుల స్వీకరణకు ఒక తేదీని ఖరారు చేసి సంబంధిత భూ యజమానులు, నేషనల్ హైవే అధికారులతో గ్రామసభలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ సిహెచ్ రవికుమార్, నేషనల్ హైవే-165 ఏఈ ఖాజా, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ల దశకు చేరిన కాకినాడ- శ్రీకాకుళం పైప్ లైన్ ప్రాజెక్ట్

మొదటిపేజీ తరువాయి

పనులకు సంబంధించి టెండర్లు పిలిచారు. టెండర్ల ప్రక్రియ అనంతరం పైప్ లైన్ ప్రాజెక్టు పనులు ప్రారంభించనున్నారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలితంగా కాకినాడ- శ్రీకాకుళం పైప్ లైన్ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చుతోంది.

# అంబరాన్ని అంటిన ఎమ్మెల్యే చింతమనేని పుట్టినరోజు వేడుకలు

మొదటిపేజీ తరువాయి


రక్తదాన శిబిరాలు - ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలిచిన దాదాపు 200 మంది చింతమనేని అభిమానులు భారీ క్రేన్ లతో ఏర్పాటు చేసిన గజమాలలు, కేకులు, శాలువాల సత్కారం,పుష్ప గుచ్చాలతో ముంచెత్తిన అభిమానులు, నాయకుల ఎనలేని అభిమానం చాటుకున్నారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్, ఆర్టీసీ విజయవాడ జోన్ రీజినల్ చైర్మన్ , ఏలూరు జన సేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, దెందులూరు నియోజకవర్గంలోని సమన్వయ కమిటీ సభ్యులు,4మండల పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ పార్టీలు సహ పలు నియోజకవర్గాల కూటమి నాయకులు, కార్యకర్తలు, పోలీస్, విద్య, వైద్య, స్త్రీ శిశు సంక్షేమ, వ్యవసాయ,ఉద్యాన శాఖ,విద్యుత్ శాఖ, సహ పలు శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలుపటానికి తరలి వచ్చిన వేలాది మంది అశేష అభిమాన జనానికి చింతమనేని సుమారుగా 30వేల మందికి భారీ స్థాయిలో ఆత్మీయ విందు ఏర్పాటు ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్యే మద్దిపాటిని కలిసిన పాస్టర్ వెంకట్రావు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుఆధ్వర్యంలోసంక్షేమము,అభివృద్ధిపనులు శరవేగం గా జరుగుతున్నాయని నల్లజర్ల పార్టీ కార్యాలయంలో పాస్టర్ వెంకట్రావు శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజునుకలిసిపుష్పగుచ్చాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.

# రైతాంగ సమస్యల పరిష్కారం కోసం దశల వారీ ఉద్యమం



**ఏలూరు,మేజర్‌స్యూస్:** జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం దశల వారీ ఉద్యమం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం పిలుపునిచ్చింది. రైతు ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలని, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలని, కౌలు రైతులకు పంటలు ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. శుక్రవారం ఏలూరు పవర్ పేట లోని అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతాంగ ఆత్మహత్యలకు ప్రభుత్వాల విధానాలే కారణమని విమర్శించారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ. 20 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని కోరారు. కోటను ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ వరకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం ప్రతి రైతుకు రూ.20వేలు అందించాలన్నారు. ఎటువంటి షరతులు పెట్టకుండా కౌలు రైతులందరికీ పెట్టుబడి సాయం అందించాలని కోరారు. రిజర్వ్ బ్యాంకు ఆదేశాల ప్రకారం ఎటువంటి హామీ లేకుండా ప్రతి కౌలు రైతుకు రూ.2 లక్షలు వరకు వడ్డీ లేని పంట రుణాలు ఇవ్వాలన్నారు.

పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలనే ప్రయత్నాలు ఆపాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం, తాడిపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించాలన్నారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఘంటా పాపారావు, గుర్రం రాంబాబు, బోయపాటి గోవర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన శ్రీ వెంకటేశ్వర విద్యార్థి



**భీమడోలు,మేజర్‌స్యూస్:** రాజమండ్రి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించిన సౌత్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భీమడోలు శ్రీ వెంకటేశ్వర కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం బిఎస్సి విద్యార్థి అయితం మోహన సాయి కృష్ణ తేజ . జాతీయస్థాయి విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు ఇటీవల ముగిసిన టోర్నమెంట్ ప్రతినిధిగా పాల్గొన్న నున్నాడని కళాశాల ప్రధానాచార్యులు బొమ్ము రవికుమార్ తెలిపారు. ఆల్ రౌండర్ గా పోటీలలో పాల్గొంటాడని చెప్పారు. ఈ మేరకు కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన కృష్ణ తేజను కళాశాల యజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన ఆచార్యులు మాట్లాడుతూ కృష్ణ తేజ గత సంవత్సరం ఢిల్లీ వేదికగా నిర్వహించిన ప్రొ క్రికెట్ ఛాంపియన్షిప్ అండర్ 19 విభాగంలో జట్టు సభ్యునిగా పాల్గొన్నారన్నారు. ఇదే విధంగా వేదికగా చెన్నైలోని హిందుస్థాన్ యూనివర్సిటీ వేదికగా నిర్వహించిన క్రికెట్ పోటీలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జట్టు సభ్యునిగా పోటీలలో పాల్గొన్నారన్నారు. ప్రస్తుతం రాజమండ్రి లో నిర్వహించిన పోటీలలో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి యూనివర్సిటీ క్రికెట్ పోటీలలో సౌత్ ఇండియా యూనివర్సిటీస్ జట్టు సభ్యునిగా పాల్గొంటారని చెప్పారు.



# సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**ఏలూరు,మేజర్‌స్యూస్:** ఆధునిక భారత సామాజిక విప్లవకారులు,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి శుక్రవారం ఉదయం స్థానిక ఆర్ఆర్ పేటలోని బీసీ సబ్ ప్లాన్ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక ఏలూరులోని జిల్లా కార్యాలయంలో జరిగింది ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎం ఇసాక్ పూలమాలవేసి జోహార్ లు అర్పించారు విద్య ద్వారానే సమాజం పురోభివృద్ధి సాధించు దని నమ్మిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు బీసీ జేఏసీ నాయకులు గోపాలకృష్ణ సుందరయ్య గ్రంథాలయం నిర్వాహకులు కంది విశ్వనాథం బీసీ స సంఘం విటల్ కొనియాడారు. భర్త జ్యోతిరావు పూలేతో కలసి పూణేలు అణచివేతకు గురవుతున్న బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించారు. అది మొదట 9 మంది బాలికలతో ప్రారంభమైందని తరువాత సతారా అహ్మద్ నగర్ లలో మరికొన్ని పాఠశాలలు స్థాపించారని వారు తెలిపారు. ఆమె ఆశయ సాధన కోసం పనిచేయటమే వారికి నిజమైన నివాళులని వక్తలు కొనియాడారు

# పొలసానిపల్లి అభివృద్ధికి సలహాలు,సూచనలు ఇవ్వండి

**భీమడోలు,మేజర్‌స్యూస్:** పొలసానిపల్లి గ్రామపంచాయతీని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సలహాలు ,సూచనలు అందజేయాలని గ్రామ సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన కోరారు. పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయరామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం చట్టబద్ధ గ్రామసభను నిర్వహించారు కార్యక్రమంలో అతిథిగా అంబటి దేవి నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ పరిధిలో . కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు.

వివిధ శాఖల అధికారులతో సమీక్షను చేపట్టారు. అంతకుముందు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు. ఆ తరువాత గతంలో నిర్వహించిన గ్రామ సభ సందర్భంగా ప్రజల విజ్ఞప్తుల మేరకు ఎనిమిదవ వార్డులో చేపట్టిన పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలము, డ్రైనేజీ వ్యవస్థ క్రమబద్ధీకరణ, మురుగు కాలువ మీదుగా స్థానికుల రాకపోకలకు అనువుగా రోడ్డు నిర్మాణం, తాగునీటి బోరు ఆధునీకరణ కార్యక్రమాలను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పట్ల సర్పంచ్ సంతృప్తిని వెలిబుచ్చారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో



సర్పంచ్ పనులను పూర్తి చేసి స్థానికుల ఇబ్బందులు తొలగించినందుకు గాను వారు సర్పంచికి కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో ఎనిమిదవ వార్డు సభ్యులు ఎన్. రాజారత్నం, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేకి పిడిఎస్‌యు నివాళి



**ఏలూరు,మేజర్‌స్యూస్:** సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం ముందు ఉన్నటువంటి సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూల మాల వేసి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు కాకినాని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు కాకినాని మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ ఫులే భార్య. అయినా సావిత్రిబాయి పూలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది అని నాని తెలిపారు. పిడిఎస్‌యు నగర అధ్యక్షుడు ఎం.యశ్వంత్ మాట్లాడుతూ పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని తెలిపారు. ఈకార్యక్రమంలో పసుపులేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తి తీసుకోవాలి



**ఏలూరు,మేజర్‌స్యూస్:** మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బేతాళ సుదర్శనం అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సావిత్రిబాయి పూలే జీవితస్ఫూర్తిని ప్రతిబింబించే ప్రత్యేక గీతాలు, కేక్ కటింగ్,విద్యార్థుల ప్రేరణాత్మక ప్రసంగాలు నిర్వహించబడ్డాయి. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని,పూలే విశిష్ట కృషిని ప్రశంసించారు. గత 3 దశాబ్దాలుగా సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా జరపాలని ఉద్యమాలు,సెమినార్లు నిర్వహించబడుతున్నాయి. సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు. ఆమె కులతత్వం, లింగ వివక్షతను ఎదుర్కొని,మహిళా విద్యా ఉద్యమానికి పునాది వేసింది. ఆమె జయంతి జనవరి 3 బాలికా దినోత్సవంగా కూడా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం పాఠశాలలో ఉన్న విద్యార్థులకు,ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# వన్ స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేసిన సేవాధికార సంస్థ కార్యదర్శి



**ఏలూరు,మేజర్‌స్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ స్థానిక ప్రభుత్వ ప్రజా వైద్యశాల ప్రాంగణంలోని వన్ స్టాప్ సెంటర్ తనిఖీ చేశారు. వన్ స్టాప్ సెంటర్లో బాధితులకు అందిస్తున్న సౌకర్యాలను అడిగితెలుసుకున్నారు, సంస్థ నిర్వహిస్తున్న రిజిస్టర్‌లను తనిఖీ చేసారు,బాధితులకు కౌన్సెలింగ్ నిర్వహించారు, అవసరమైన పక్షంలో న్యాయ సేవాధికార సంస్థలు అందించే ఉచిత న్యాయ సహాయాన్ని పొందాలని సూచించారు కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ నిర్మల,ప్యానల్‌లాయర్ పి. వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లు



భీమవరం,మేజర్‌న్యూస్:శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల ఏర్పాట్లను పగడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు చూపించారు.లిశుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన, సానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు సంయుక్తంగా శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి 61వ జాతర మహోత్సవ ఏర్పాట్లపైవివిధశాఖ అధికారులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనవరి 13 నుండి ఫిబ్రవరి 14 వరకు నిర్వహించే భీమవరం శ్రీ మావుళ్ళమ్మ జాతర మహోత్సవాలలో భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పోలీస్ శాఖ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. షిఫ్టులు వారీగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే త్రాగునీరు, టాయిలెట్స్ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్‌కు సూచించారు. అగ్ని ప్రమాద నిరోధకాల ఏర్పాట్లను ఆలయం లోపల, వెలుపల చేయడంతో పాటు, అగ్నిమాపక యంత్రాన్ని జాతర పూర్తి అయ్యేవరకు దేవస్థానము వద్దే అందుబాటులో ఉంచాలని సూచించారు. భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిగాంచినారన్నారు. గత 60 సంవత్సరాలుగా శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతరను నీరుల్లి, కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అన్నిశాఖలు సమన్వయంతో పనిచేస్తేనేజాతర మహోత్స వాలను విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. భక్తులందరికీ మంచి దర్శనం కల్పించేందుకు, అంతరాలయంలో విఐపిలకు ప్రత్యేక పూజలు పేరిట సామాన్య భక్తులకు అసౌకర్యం కలిగించకుండా అందరికీ ఒకే విధమైన దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జనవరి 13, 14, 15 తేదీల్లో ఇతర రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు వస్తారని ఇందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 14 అన్న సమారాధన రోజున ఎక్కువ కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్క భక్తునికి అన్న ప్రసాదం అందేలా కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.భీమారావు మాట్లాడుతూ గత సంవత్సరం ఉత్సవాల్లో లోటుపాట్లను సమీక్షించుకొని అన్న సమారాధన జరిగే రోజున ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

గత సంవత్సరం ఒకే సమయంలో వేలాదిమంది రావడంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడిందని, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పరిస్థితిని చక్కదిద్దకపోతే ఊహించని ప్రమాదం జరిగేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమరావు, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఇ.సుబ్బారావు,ఆలయ ఈవో,దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మినగేష్,భీమవరంసర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నాగరాజు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, ఈ పిడిసిఎల్ ఎస్.ఇ ఎ.రఘునాథ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో జనసైనికులకి ప్రాధాన్యత లేదా ?

**– నామినేట్ పదవుల్లో కూడా అన్యాయమే జరుగుతుందని విమర్శలు**



**కలిదిండి, మేజర్ న్యూస్,** కలిదిండి మండలం పరిధిలోని జనసేన పార్టీ అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ అంతర్గత సమావేశం మండల పరిధిలోని నాయకులు కార్యకర్తలు పాల్గొని వారి మనోవేదనను వ్యక్తపరిచారు. కూటమి ప్రభుత్వ కార్యక్రమాల్లో, నామినేట్ పదవుల్లో, జనసేన పార్టీని కనీసం పరిగణలోకి తీసుకోవటం లేదు అని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం గ్రామస్థాయి జనసేన నాయకులకు కార్యకర్తలకు చేరడం లేదని ఎలక్షన్ ముందు వార్డు స్థాయిలో చేరిన సమాచారం ఇప్పుడు ఎందుకు గ్రామస్థాయిలో మండల స్థాయిలో కూడా సమాచారం అందడం లేదని వాపోయారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వేస్తున్న రోడ్లు కూడా అవసరం అయిన చోట కంటే వాళ్ళకి కావాల్సిన చోట వేసుకుంటున్నారని వాళ్ళకి నచ్చిన విధంగా చేసుకుంటున్నారని ప్రతి గ్రామంలో కూడా ఇదే జరుగుతుంది ఆవేదన చెందారు. విద్యా కమిటీ, నీటి సంఘాల ఎన్నికల్లో జరిగిన అన్యాయం రాబోయే నామినేట్ పదవుల్లో జరగకూడదని అలా కాక ఇదే విధానం కొనసాగితే వ్యక్తులు చేసిన తప్పిదాలకు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ముక్తకంఠంతో తెలిపారు. అలాగే మూడు పార్టీల అగ్ర నేతలు మనోభావాలకు అనుగుణంగా కొంతమంది మండల స్థాయి నేతలు స్థానిక నాయకులను కలుపుకుని వెళ్ళటం లేదని తెలిపారు. ఇదే విషయం పార్టీ అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చింతమనేని జన్మదినం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు,కోడిగుడ్లు



**దెందులూరు,మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన వేడుకలు దెందులూరు ఆదిత్యఫ్యాక్టరీలోఏలూరుజిల్లా టీఎన్ఎస్ఎఫ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశంపార్టీ నాయకులు దెందులూరు గ్రామంలో పనిచేసేపారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు,కోడిగుడ్లు అందజేశారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని,

ప్రజల అవసరాలు తెలుసుకుని వారికోసం అనుక్షణం తప్పించి వారికి లబ్ధికూర్చే నిజమైన నాయకుడు డైనమిక్ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరమాచినేని ప్రభాకర్, పెనుబోయిన మహేష్ యాదవ్, గారపాటి కొండయ్య చౌదరి,సంపంగి వేణుగోపాల తిలక్, సర్పంచ్ తోట ఏసమ్మ ,వేమూరిమురళి,ఇప్పిలి వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ విభాగం కొడాలి హరీష్, ఆకుల రామకృష్ణ, నెరుసు మారేశ్వరరావు,బొత్స కిషోర్,మరిదు మాణిక్యం,ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం, కొలుసు నాని,దుసరి మహేష్, మరీదు శ్రీను, కూరపాటి కిషోర్, వైస్ ప్రెసిడెంట్ బార్నాల అప్పారావు, కాజా రాంప్రసాద్, నెదురు సతీష్, నక్క చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2కోట్లతో అదనపు తరగతుల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పితాని



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** కళాశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం కృషి చేసిందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పెనుగొండలోని ఎస్ వి కే పి అండ్ కే ఎస్ రాజు ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాలలో రూ రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన ఆదరపు తరగతి భవనాన్ని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రారంభించారు. టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి తరగతి గదులను ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యలపై శంఖారావం పూరించే యుటిఎఫ్ నుండి గోపి మూర్తి పెద్దల సభకు ఎంపిక రావడం అభినందనీయ మన్నారు. ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన బొర్రా గోపి మూర్తిని అధ్యాపకులకు పాలక వర్గ సిబ్బందికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు అధ్యక్షులు తాడి నాగిరెడ్డి, పితాని వెంకట్ సురేష్, సర్పంచ్ నక్క శ్యామల సోని శాస్త్రి, జడ్పిటిసి పోడూరి గోవర్ధన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు జాయింట్ సెక్రెటరీ పెనుమత్స వెంకట సుబ్రహ్మణ్యం రాజు పిల్లి సత్తిరాజు కొనిపర వీర వెంకట సుబ్రహ్మణ్యం గ్రంధి లక్ష్మీనారాయణ( రాము) నౌబత్తు నాగేశ్వరరావు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలను స్ఫూర్తిగా తీసుకోండి

**– శాసనసభ్యులు బాలరాజు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** దళిత, బహుజన స్త్రీ జనోర్ధనకు, మహిళా విద్యకు తన జీవితం అంకితం చేసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే అని వారి జీవితపాఠాన్ని మహిళలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయుని రచయిత్రి అని నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణిగా ఎనలేని కీర్తిని సంపాదించారని అన్నారు. నేటి మహిళలంతా వారి అడుగుజాడల్లో నడిచి సమాజంలో స్ఫూర్తిని నింపాలని విజ్ఞప్తి చేశారు.

## 10 విద్యార్థులకు విజయకేతనం పంపిణీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక శనివారపుపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 10 వ తరగతి విద్యార్థులకు విజయకేతనం 2024-25 స్టడీ మెటీరియల్ ను పంపిణి చేసిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఇఓ డీవీ రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారపాటి ప్రకాష్,స్థానిక డివిజన్ ఇంచార్జి అనిల్, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ,విద్యా కమిటీ చైర్మన్,విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.1 కోటితో సిసి రోడ్డు నిర్మాణం





– 23 ఏళ్లగా మరమ్మతులకు నోసుకొని రహదారికి మోక్షం

– ఎమ్మెల్యే బాలరాజు,రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** జీలుగుమిల్లిలోని జగదాంబ సెంటర్ నుంచి బందెలదొడ్డి సెంటర్ వరకు ఉన్న రహదారికి 23 సంవత్సరాల తర్వాత మోక్షం లభించింది. కోటి రూపాయలు నిధులు రహదారికి కేటాయించి శుక్రవారం శాసనసభ్యులు చిర్రి బాలరాజు,జిల్లా కార్యదర్శి అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ చేతులమీదుగా రహదారికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించి మోక్షం కల్పించారు. గత ప్రభుత్వాలలో రహదారికి మరమ్మతులు చేపట్టకపోవడంతో మురుగునీరు రహదారిపై నిలిచి 23 ఏళ్లగా తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు స్థానికుల పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు బాలరాజు గడ్డ మణుగు రవికుమార్ చొరవతో ఈ రహదారికి పూర్వ వైభోగం రానున్నదని స్థానికులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు, రవికుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు బాలరాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంతో నియోజకవర్గమంతా అభివృద్ధి లేక వెనకబడిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో తన నియోజకవర్గానికి 23 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని 90 శాతం పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. రవికుమార్ మాట్లాడుతూ 23 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రహదారికి కోటి రూపాయలు కేటాయించి సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్న శాసనసభ్యులు బాలరాజుకు గ్రామస్తులంతా అండగా నిలవాలని అలాగే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్న అందుకు నియోజకవర్గ ప్రజలంతా ఆయనకు అండగా నిలవాలని కోరారు. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతాలలో పీసా కమిటీలను ఎన్నుకొనున్నారని మంచి వ్యక్తులను పిసా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవాలని అన్నారు.అనంతరం జనసేన నాయకులు కొట్టే రంగారావు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వారికీ ఆర్థికంగా సహాయ పడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఎంపీపీ కోర్సపోచమ్మ,సర్పంచ్ చిర్రిజగదాంబ,వీరభద్రుల ధనుంజయ,చిర్రి శ్రీను, కోలా మధు,రూప సత్యనారాయణ,కోలా ధర్మరాజు,మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్య నారాయణ,నారగనినరేంద్ర,పాలోజి దుర్గాప్రసాద్, కొట్టే శాంతకుమార్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం హర్షణీయం : టిడిపి నేత వీరమల్లు



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను విద్యార్థులకు అన్ని అంగులతో ఏర్పాటు చేయడం వారికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు అర్హనీయమని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలో మంత్రి నారా లోకేష్ లాంచనంగా ఈ పథకాన్ని ప్రారంభిస్తుండగా ముదినేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించే కార్యక్రమానికి ఎన్డీఏ నాయకులు పాల్గొనాలని నరసింహారావు కోరారు. నిర్మాణాత్మక చర్యలతో శ్రీకారం చుట్టిన పథకం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎమ్మెల్యే చింతమనేనికి శుభాకాంక్షలు తెలిపి అప్పలనాయుడు



**దెందులూరు,మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా దుగ్గిరాలలోని వారి నివాసంలో ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జిరెడ్డి అప్పల నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం పీజీకే మూర్తి

– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** సిపిఐ ఏలూరు పట్టణ మాజీ కార్యదర్శి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన పోలా గోపాలకృష్ణమూర్తి 25వ వర్ధంతి కార్యక్రమం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పోలా లాగోపాలకృష్ణమూర్తి చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ మాట్లాడుతూ పిజికే మూర్తి మరణించి 25 సంవత్సరాలు కావడం నమ్మశక్యంగా లేదని, ఇప్పటికే ఆయన అందరి కళ్ళ ముందు కదలాడుతున్నట్లే ఉందని విచారం వ్యక్తం చేశారు. కార్మిక సంఘాలను సంరక్షించుకుంటూ, స్వయంగా సైకిల్ తొక్కుకుంటూ పార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలను కనుక్కొని,వారిని పార్టీ కార్యక్రమాల్లో మమేకమయ్యేలా కృషి చేసే వారని కొనియాడారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ గతంలో ఏ విధంగా ఏలూరులో పార్టీ ఉండేదో ఆ విధంగా అభివృద్ధి చేయడానికి ఏలూరు సమితి పీజికే మూర్తి ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనారోగ్యంతో మంచం మీద ఉన్నప్పటికీ ఆయనను పలకరించడానికి వెళ్లిన వారితో పార్టీ విషయాలను ఎక్కువగా చర్చించిన గొప్ప నేత పిజికే మూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి బేబీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బళ్ల కనకదుర్గారావు, ప్రజానాట్యమండలి నాయకులు తమ్ము విశ్వేశ్వరరావు, ఏరియా కౌన్సిల్ సభ్యురాలు కొల్లూరీ సుధారాణి, ఉప్పులూరి లక్ష్మీ, భవాని, గౌర్లీ స్వాతి, యర్రా వెంకటేశ్వరరావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వర్క శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఉచిత గర్భకోశ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని ఎం నాగులపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు అనంతరం రైతులకు పశువుల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పాకలపాటి గాంధీ,మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య,మాజీ జడ్పిటిసి దేవరపల్లి వీరస్వామి చౌదరి, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను, తూంపాటి సుధీర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రకాష్,పశుసంవర్ధక శాఖ అధికారులు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## విప్ నాయకర్ దృష్టికి ఉద్యోగుల సమస్యలు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ప్రభుత్వ బొమ్మిడి నాయకర్ ని నరసాపురం, మొగల్తూరు గ్రామ సచివాలయ సిబ్బంది, ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఎల్.బిచర్ల అండ్ తూర్పుతాళ్ళు పి.హెచ్.సి వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా, ఉద్యోగస్తులు తమ సమస్యలను వివరించగా, నాయకర్ వాటిని శ్రద్ధగా విని, సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులు అందజేసిన నాయకర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్ కార్యాలయంలో శుక్రవారం పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న నలుగురు బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం మొత్తం ?6.85 లక్షల చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్అందజేశారు. కామిశెట్టి ప్రసాద్ రు 1,43,502,తంగెళ్ల నాగరాజు రు 1,81,260, కొట్ల లక్ష్మీ రు 84,137 ,వెంకట ముత్య వలి రు.2,75,120 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, పేద ప్రజల కష్టాలను నివారించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,అందే దొరబాబు, కొల్లు పెద్దిరాజు, బొడ్డు త్రిమూర్తులు, పొన్నాల నాగబాబు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల ప్రధాయిని సావిత్రిబాయి పూలే

**– మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండేటి బేబి**



,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు నగర సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమం 27వ డివిజన్ కుమ్మరి రేవు శాఖ నందు కొల్లూరి సుధారాణి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కొల్లూరు సుధారాణి కొండేటి బేబీ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండేటి బేబీ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయునిగా, మహిళల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిగా, ఈ దేశంలోని ప్రతి మహిళ అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించిన అభ్యుదయ వాదిగా, ఈ దేశంలోని మహిళల ప్రతినిధిగా నిలబడ్డారని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో భాగస్వామిగా ఉన్న మతోన్మాద శక్తులు సనాతన ధర్మం పేరిట తిరిగి మహిళలపై వివక్షత చూపించాలని ప్రయత్నాలు సాగిస్తున్న ఈ తరుణంలో సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో పైనుంచి మహిళలు తమ హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గొర్లి స్వాతి,ఏలూరు నగర సమితి సభ్యురాళ్ళు ఉప్పులూరి లక్ష్మి, భవాని, టి.బుజ్జి బి.జ్ఞానేశ్వరి, నాగమణి,పి లక్ష్మి,హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు,మేజర్ న్యూస్: గత వైసిపి ప్రభుత్వ అరాచక పాలనతో నియోజకవర్గంలో తిష్టవేసిన ప్రజాసమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తున్నానని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు.శుక్రవారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఏలూరు నియోజకవర్గంలో అనేక సమస్యలు తిష్టవేశాయన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిసారించానని, సమస్యల పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టానని చెప్పారు. ప్రజా సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం కల్పించడమే తన అంతిమ లక్ష్యమని బడేటి చంటి స్పష్టం చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతిరావు, పూజారి నిరంజన్, దాకారపు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చౌకా డిపో డీలర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**ఇరగవరం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం డివిజన్ లోని గ్రామాలలో ప్రజాపంపిణి వ్యవస్థ క్రింద చౌకాదరల దుకాణంల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణి చేయుటకు గాను ఖాళీగా ఉన్న డీలర్లను శాశ్వత ప్రతిపదికన నియమించుటకురెవిన్యూ డివిజనల్ల అధికారి ద్వారా ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. కాళీలు, దరఖాస్తువిధానం తదితర వివరాలు తాహిసీల్దార్ కార్యాలయం నందు పొందుపార్చినట్లు చెప్పారు.

అర్హత కల్గిన అభ్యర్థులు దరఖాస్తుతోపాటు కులం, విద్యార్హత, నివాసం, ఆధార్ కార్డు, ఆర్థిక స్తొమత తెలుపు పత్రములు, రేషన్ కార్డు మొదలగు వివరములతో సంబంధిత మండల, పంచాయతీ కార్యాలయంలో సంప్రదించ వచ్చుని తెలిపారు.

## తొలి మహిళా సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే



పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక జి.వి.ఎస్.వి.ఆర్.యం. మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు. మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కర్నేని రోజారమణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కారిణి, ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యా యురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.

స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి సావిత్రీబాయి పూలే. ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుతూనే ఉంటుంది. అనంతరం మహిళ ఉపాధ్యాయులైన చంద్రకళ, శశికళ, దుర్గ భవానిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి. త్రిమూర్తులు. మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు,

# సావిత్రి బాయి స్ఫూర్తితో మహిళలు శక్తి మంతులుగా ఎదగాలి



**ఏలూరు,మేజర్న్యూస్:** మానవత ఏలూరు యూనిట్, సెట్వెల్ (యువజన సర్వీసులశాఖ)ల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఆర్.ఆర్ పేటలోని సెయింట్ థెరిస్సా జూనియర్ కళాశాల నందు చదువుల తల్లి, భారతీయ సంఘ సంస్కర్త, తొలి ఉపాధ్యాయిని,రచయిత్రి సావిత్రి బాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెట్వెల్ సిఇఒ –కె.ప్రభాకర్, మానవత ఏలూరు యూనిట్ అధ్యక్షురాలు పోదూరి కనకదుర్గ, డవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ మేతర అజయ్ బాబు,జిల్లా కార్యదర్శి పోలవరపు రత్నాకరరావు,ఏలూరు యూనిట్ కార్యదర్శి వల్లూరుపల్లి సాయిసుధ, సంయుక్త కార్యదర్శి పైడి కస్తూరి బాయి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ సావిత్రి బాయి జీవిత విశేషాలను,మహిళాభ్యుదయానికి ఆమె చేసిన సేవలను తెలియజేశారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని బాలికలు సమాజంలో శక్తిమంతులుగా ఎదగాలని,ఉన్నత స్థాయికి వెళ్ళాలని,ఉత్తమ సమాజనిర్మాణానికి తోడ్పడాలని అన్నారు.

కార్యక్రమంలో మానవత కోశాధికారి అల్లూరి మోహిని, సభ్యులు అగ్గాల కోహిమ, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ద్రోణాదుల శ్రీనివాస్, విశ్రాంత లెక్చరర్ సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఫాతిమా, ఇకనామిక్స్ లెక్చరర్ డా.ఫిలోమినా,వ్యాయామ అధ్యాపకులు ఆండాళ్ళు,పి.మిల్టన్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో వ్యక్తి మృతి





**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు మండలం అంబరుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కొండ్రెడ్డి నగర్ వద్ద 216 నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోయారు.మృతుడు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు గుబ్బ తిరుపతి స్వామి (బాబ్జి) (వయసు 56 సంవత్సరాలు)గా గుర్తించారు. భీమడోలు పోలీసులు తెలిపిన వివరాల మేరకు తిరుపతి స్వామి తనకు పరిచయస్తులైన గంట గోవింద్ కుటుంబ సభ్యులతో కలిసి తన సొంత కారులో తిరుమల తిరుపతి యాత్రకు ఈనెల 1వ తేదీన బయలుదేరి వెళ్లారు. అక్కడ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత గురువారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. ఇదే క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు శుక్రవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో ఎదురుగా వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న కారు అదుపు తప్పింది. లారీని వెనుక నుంచి ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన తిరుపతి స్వామితో పాటు ఇతర యాత్రికులను చికిత్స కోసం108 వాహనంలో ఏలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తిరుపతి స్వామి ఉదయం 8:30 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన భీమడోలు ఎస్సై వై సుధాకర్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## సావిత్రి బాయి,జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకోవాలి



ఏలూరు,మేజర్ న్యూస్: బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బోఫ్) ఆధ్వర్యంలో క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే 194వ జయంతి ఉత్సవాలు జరిగాయి. బోఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలను సమాజంలో ఉన్న అన్ని వర్గాలు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. రిటైర్డ్ తహసిల్దార్ గుబ్బల నాగేశ్వరరావు మాట్లాడుతూ 1948 జనవరి 1 నుంచి 1950 వరకు పూణేలో మహిళ కోసం , ఆడపిల్లల కోసం 56 విద్యాలయాలు స్థాపించారని అందువలనే సమాజంలో నేడు కనీసం 50శాతం వరకైనా మహిళల అక్షరాస్యత ఉందని అన్నారు. రిటైర్డ్ పంచాయతీ సెక్రటరీ వీజీఎంఆర్ కృష్ణారావు మాట్లాడుతూ మొట్టమొదటిగా సామాజిక న్యాయం గురించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చింది పూలే దంపతులని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాధవరావు, మిథిలేష్, తేజ , సౌజన్య, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొని పూలే దంపతులు దేశానికి అందించిన సేవల గురించి ప్రసంగించారు.

## సావిత్రి భాయి పూలేకి ఘన నివాళులు



**ఏలూరు,మేజర్న్యూస్:** సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహన అధికారి సుబ్బారావు, ఉపముఖ్య కార్యనిర్వాహన అధికారి భీమేశ్వర్,బీసీ నాయకుడు లక్కోజు గోపి,కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, పామర్తి అచ్యుత్ గౌడ్,జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే



**కలిదిండి, మేజర్ న్యూస్,** భారతదేశంలోనే మహిళా విద్యకు మార్గదర్శకురాలు దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళలు,అట్టడుగు కులాల కోసం పనిచేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో భారతదేశంలో మహిళల హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శమని. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ ఆమె జ్యోతిరావు పూలే తో కలిసి గర్భిణీ అత్యాచార బాధితుల కోసం బల్హత్య ప్రతి బంధన్ గృహ అనే సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించిరాని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బల్లా రాజు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోపనాతి వెంకటేశ్వరరావు.తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు. ఒడుగు గణపతి.కొల్లాటి సత్యనారాయణ. కొల్లాటి నాగరాజు.బొమ్మిడి వడ్డీ కాసులు. పొన్నాల తాతారావు తమ్ము పాండురంగారావు. విద్యా కమిటీ చైర్మన్ కోపనాతి రాము తదితరులు పాల్గొన్నారు.

## 6న కొల్లేరు సమస్యలపై గ్రామ సభలు



**భీమవరం,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు, ఉండి, పెంటపాడు, గణపవరం, కాళ్ల మండలాలలో ఎకో-సెన్సిటివ్ జోన్ ఖరారుపై జనవరి 6న గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎకో సెన్సిటివ్ జోన్ జిల్లా మానిటరింగ్ కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. కొల్లేరు అభయారణ్యం చుట్టు ప్రక్కల ఎకో-సెన్సిటివ్ జోన్ ఖరారు చేయడంపై ఆకివీడు, ఉండి, పెంటపాడు, గణపవరం, కాళ్ల మండలాలలోని తహసిల్దార్ కార్యాలయాల వద్ద జనవరి 6వ తేదీన గ్రామ సభలను నిర్వహించి అవగాహన కల్పించడంతో పాటు ప్రజల నుండి అభిప్రాయాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. జనవరి 6వ తేదీన ఆకివీడు మండలంలో మధ్యాహ్నం 1 గం.ల నుండి సా.5 గం.ల వరకు,మిగిలిన నాలుగు మండలాల్లో మధ్యాహ్నం 3 గం.ల నుండి సా.5 గం.ల వరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా మండలాలకు సంబంధించి కొల్లేరు పరిధిలోని ప్రజలు గ్రామసభలకు హాజరై అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## చాంబర్స్‌లో ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం




**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక బి.ఆర్అండ్ జి కె ఆర్ చాంబర్స్ డిగ్రీ , పీజీ కళాశాలలో శుక్రవారం న జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు విచ్చేసి,సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలుగా ఎదిగిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే జయంతి నేడు అని అన్నారు. ఈమె జయంతిని పురస్కరించుకుని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించబడటం జరుగుతుందని అన్నారు. అనంతరం బాలికా విద్య ప్రాముఖ్యత గురించి విద్యార్థినిలు సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ప్రసన్న నాగదేవి, మాధవి, అంజలి, ఉష్శ్రీ విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ శాఖ ఈఈగా శ్రీనివాస రావు



**నరసాపురం, మేజర్ న్యూస్:** గృహ నిర్మాణ శాఖ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా శ్రీనివాస రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో ఇక్కడ ఏఈ గా పనిచేశారు. బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస రావు శుక్రవారం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు కార్యాలయ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకటేశ్వరరావు, ఏ ఈ ఏం ఎన్ వి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు లూయీ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** దృష్టి లోపంగల వారికి ప్రత్యేక 'బ్రెయిలీ' లిపి ప్రధాత సర్ లూయీ బ్రెయిలీ 216వ జన్మదిన వేడుకలను,స్థానిక బస్టాండ్ వద్ద లయన్స్ ఆడిటోరియం నందు నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి బి. రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

కావున, జిల్లాలోని దృష్టి లోపం కలిగిన దివ్యాంగులు ఈ కార్యక్రమములో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బి.రామ్ కుమార్ కోరారు.

## జాబ్ మేళాలో 52 మందికి ఉద్యోగాలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐ.టీ.ఐ కళాశాల సత్రంపాడులో శుక్రవారం నిర్వహించారు. జాబ్ మేళా కు 93 యువత హాజరు అయ్యారు.

52 మందికి వివిధ కొలువులకు ఎంపిక చేసినట్లు ఏలూరు జిల్లా నైపుణ్యభివృది సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబు,కళాశాల ప్రిన్సిపాల్ రజిత తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో ఇన్నోవా సోర్సు, వరుణ్ మోటార్స్, కూరకు ఫైనాన్సియల్‌ల కంపెనీల ప్రతి నిధులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యేశ్వర రావు జి.ఎం.డి.ఐ.సి, ప్రభాకర్ సెట్వెల్ సి.ఈ.ఓ, పి.రజిత కళాశాల ప్రిన్సిపాల్,పార్థ సారథి సీడాప్ జే.డీ.ఎం ,మధు భూషణ్ రావు,డి.ఇ.ఓ, వెంకట లక్ష్మమ్మ, ఇ.ఓ.వి. జి,ప్రవీణ్,ఎట్కు.పి,కోఆర్డినేటర్‌శ్యామ్,రాజేశ్వరి, పాల్గొన్నారు.

## సీడాప్ జాబ్ మేళాలో 13 మందికి ఉద్యోగాలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఎన్.ఎ.సి ట్రెనింగ్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించారు. జాబ్ మేళాకు 65 యువత హాజరు అయినారు 13 మంది వివిధ కొలువులకు ఎంపిక చేసినట్లు ఏలూరు జిల్లా నైపుణ్యభివృది సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబు , తెలియజేశారు.

ఈ జాబ్ మేళాలో గొల్లేట్, ఎన్.ఎస్ ఇన్స్టుమెంట్స్, అపోలో ఫార్మసీల కంపెనీల ప్రతి నిధులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.నాగేశ్వర రావు ఎన్.ఎ.సి ఇన్చార్జి, కె.ప్రవీణ్ జిల్లా ప్లేసిమెంట్ అధికారి మరియు కోఆర్డినేటర్ నాగరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే చింతమనేనికి ఎన్జీవో నేతల శుభాకాంక్షలు



**పెదవేగి,మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదినం సందర్భంగా దుగ్గిరాలలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి పశ్చిమగోదావరి ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు,తదితరులు.

### స్త్రీ విద్యావ్యాప్తికి చేసిన కృషి చేసిన సావిత్రి భాయి పూలే



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మధ్యాహ్నం కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి భాయి పూలే జన్మదినం సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాల్లో సమానంగా రాణించడానికి పునాది జ్యోతిబాయ్ పూలే స్త్రీ విద్యావ్యాప్తికి చేసిన కృషి కారణమన్నారు. అనంతరం మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పిఆర్ కావ్య శ్రీ, ఆంగ్లోపన్యాసకులు వి వెంకట్రావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం కృష్ణ చైతన్య, జెకెసి కోఆర్డినేటర్ టీవీఎస్ పద్మావతి, జ్యోతిబాయ్ పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు ఎస్ పరమేశ, టి వెంకట దుర్గాప్రసాద్, ఎస్ సుస్మలత, డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

### క్యాటిల్ షెడ్‌ను ప్రారంభంచిన ఎమ్మెల్యే 'మద్దిపాటి'



**ద్వారకా తిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం నాగులపల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధులతో రైతులు వారి పశువులకు నిర్మించుకుని క్యాటిల్ షెడ్, బిక్కిన ధర్మరాజు 2లక్షల 30వెలతో నిర్మించుకున్న షెడ్‌ను ప్రారంభించిన శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు. ఈ క్యాటిల్ షెడ్ నిర్మాణం వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

### రూ.15 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎం నాగులపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు 15 లక్షల రూపాయలు ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన సిమెంట్ రహదారిని ప్రారంభించారు.

ఈ కార్యక్ర మంలో మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరస్వామి చౌదరి, మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను, హఉమ్మడి రత్నాజీ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రకాష్,మాజీ సర్పంచ్ తూంపాటి సుధీర్,ఏపూరి కిషోర్, స్థానిక నాయకులు,అధికారులు, పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే పితాని



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** విద్య తోనే సర్వతో ముఖాభివృద్ధి సాధించవచ్చునని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన పెనుగొండలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ బాలికల గురుకుల రెసిడెన్షియల్ స్కూలును మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ విద్యా విధానంలో పెను మార్పులకు అనుగుణంగా విద్యాబోధన జరగాలని అధికారులను ఆదేశించారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహా పంక్తి భోజనాలు చేశారు. ఆహారాన్ని అందించాలని రుచిగా శుచిగా ఉండే విధంగా వారి మెనూ ఉండాలని అధికారులను దిశా నిర్దేశంచేశారు. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఆటలకు ప్రాధాన్యత పెంచాలని కోరారు. రెసిడెన్షియల్ స్కూల్లో పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తారని వారి ప్రవర్తన మానసిక పరిస్థితులను పరిశీలించాలని కోరారు. నేను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రెసిడెన్షియల్ 13 కోట్ల రూపాయలతో మంజూరు చేసాం, భూసేకరణ చేసిన తర్వాత ప్రభుత్వ మారింది 10 సంవత్సరాలు ఈ ఇరుకు గదుల్లోనే విద్యాబోధన సాగింది రాబోయే సంవత్సరంలో నిధులు మంజూరు చేసి రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మాణం చేపడతామని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థితిలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి, ప్రిన్సిపాల్ టీ ఎస్తేర్ క్వీన్, వేంద్ర రాము, గుత్తుల సాంబశివరావు, మండా ప్రసాద్, నక్క వేద వ్యాసశాస్త్రి రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయినీలు సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమిషనర్



నరసాపురం,మేజర్ న్యూస్ : పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ ఎం .అంజయ్య అన్నారు. 14,24 వ వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శుక్రవారంఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సంపూర్ణ పారిశుద్ధ్య పనులు పేరుతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు. ప్రతిరోజూ డ్రెయిన్స్ శుభ్రం చేసేలా, మురుగునిల్వ ఉండకుండా చూసేలా చర్యలు చేపట్టామని తెలిపారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. అనంతరం సంక్రాంతి సంబరాలు సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ గోగులమ్మ గుడి దగ్గర గల కబాడీ స్టేడియంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ జి.వి.ఎం.పాత్రుడు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాతలను అభినందించిన ఆర్డీవో దాసిరాజు



నర్సాపురం,మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో రెవెన్యూ, మున్సిపల్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. దాతలను ఆర్డీవో దాసిరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య,రెడ్ క్రాస్ ప్రతినిధి యనమల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ దృష్ట్యా సదుపాయాలు కల్పించాలి

**- చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ**



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** రానున్న సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని పట్టణం లో లైటింగ్ త్రాగు నీరు, పారిశుధ్యం తదితర సమస్యలు ఏవి లేకుండా సక్రమంగా జరిగేటట్లు చూడాలని చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధికారులను ఆదేశించారు. శుక్రవారంమున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దూర ప్రాంతముల నుండి వచ్చే ప్రజలకి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని మౌలిక వసతులు కల్పించడంలో అలసత్వం వహిస్తేసహించేది లేదన్నారు. ఇంటి పన్నులు కుళాయి పన్నుల బకాయిలు పట్టణ ప్రజలు సకాలములో చెల్లించి పురపాలక సంఘము నకు సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశం లో మునిసిపల్ కమీషనర్ యం అంజయ్య వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, ఆర్ ఐ నానాజీ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## 5న జరిగే హైందవ శంఖారావంను విజయవంతం చేయాలి



టి.నర్సాపురం,మేజర్న్యూస్: విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ గన్నవరంలో నిర్వహించే హైందవ శంఖారావం బహిరంగ సభ విజయవంతం కొరకు సంఘీభావంగా శుక్రవారం టీ. నర్సాపురం శివాలయ ప్రాంగణం నుంచి హిందూ సంఘాల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు .ఈ ర్యాలీ టీ నర్సాపురం పంచాయతీలోనూ మండలంలోని ఫాదర్ ముత్యాలమ్మపేట, బంధం చర్ల, కొరివి రామన్నపాలెం, గండిగూడెం ఇందిరా కాలనీ, మెట్టగూడెం, గురవాయిగూడెం, ఏపుకుంట, శ్రీరామవరం, గ్రామాల్లో నిర్వహించారు. జైశ్రీరామ్, జై జై శ్రీరామ్,అంటూ నినాదాలతో ఈ ర్యాలీ హోరెత్తింది. ఈ సందర్భంగా పసుమర్తి రాము, పర్వతనేని మురళి, కమ్మిల రమేష్ రాజు, నాగేశ్వరరావు, మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి ప్రకటించడం కోసం హైందవ శంఖారావంఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వయం ప్రతిపత్తి ద్వారా హిందూ దేవాలయాలకు దేవాదాయ శాఖ నుంచి విముక్తి కలుగుతుందని ఉన్నారు. రాష్ట్రంలోశిధిలావస్తులో ఉన్నటువంటి రామాలయాలను పునర్నించుకోవచ్చని దేవస్థానంలో హిందువులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. కాబట్టి హైందవ శంఖారావానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి శ్రీనివాస్, అద్దంకి జగ్గారావు, నల్లూరి శ్రీనివాస్, వెజ్జు రాజు, మణికంఠ, అన్నపరెడ్డి మురళి, చిలుకూరు కృష్ణ, కొరివి శేషారావు, ఒంటపల్లి సురేష్, తోపాటుపలువురు హిందూ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా మరింత చురుగ్గా పనిచేయాలి

**- వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి**



**భీమవరం/నర్సాపురం,మేజర్ న్యూస్ :** వైసీపీ సోషల్ మీడియా మరింత చురుగ్గా పనిచేసి కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం భీమవరంలో జిల్లా సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతున్న ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏమీ నెరవేర్చలేదని, వీధికో బెల్ట్ షాపు పెట్టి ప్రజలను మద్యం మత్తులో ముంచుతున్నారని ఇటువంటి విషయాలు అందరికీ తెలిసేలా సోషల్ మీడియా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు అంజి రెడ్డి,మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, పాలకొల్లు నియోజికవర్గ ఇంచార్జ్ గుండాల గోపి, నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్,జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు బంధన పూర్ణ చంద్ర రావు, పశ్చిమగోదావరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్స్, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ మండల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## ఈనెల 7,8,9 తేదీలలో పీసా కమిటీ సభ్యుల ఎన్నికలు

**- ఎంపీడీవో కే వెంకటలక్ష్మి వెల్లడి**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈనెల 7,8, 9 తేదీలలో పీసా కమిటీ సభ్యుల ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె వెంకటలక్ష్మి వెల్లడించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం హాల్ నందు పీసా కమిటీ ఎన్నికలలో పాల్గొనే అధికారులకు ఎన్నికల నియమావళి పై తాసిల్దార్ స్లీవజోజి, ఈఓపిఆర్డి నిఖిల్ మధు చరణ్ తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ స్లీవ జోజి, ఎంపీడీవో కే వెంకటలక్ష్మి మాట్లాడుతూ పిసా కమిటీ ఎన్నికలలో గిరిజన అభ్యర్థులను ఉపాధ్యక్ష, కార్యదర్శులగా ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. 7,8,9 తారీకులలో ఉదయం, మధ్యాహ్నం రెండు దఫాలుగా ఈ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రతి ఓటరు రెండుసార్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉంటుందని అన్నారు. ఓటు వినియోగించుకునే వారిలో గిరిజన, గిరిజనేతరులు పాల్గొన వచ్చుని అయితే ఓటు వేసిన వారిలో 50 శాతం గిరిజనులు తప్పక ఉండాలని అన్నారు. పోటీ చేయాలనుకు నేవారు తమ కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాల్సి ఉంట ందని అన్నారు. పోటీ చేయదలచిన అభ్యర్థి పేరు ఓటర్ లిస్టులో నమోదు అయి ఉండాల్సిందే అని వెల్లడించారు. ఓటు వేయ డానికి వచ్చే ఓటర్లు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని సూచించారు. గ్రామాలలో పీసా కమిటీ ఎన్నికలపై మైక్ ప్రసారం ద్వారా గిరిజనులను చైతన్య పరచాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను, వీఆర్వోలను ఆదేశించారు. ఎన్నికల కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల కేంద్రాల వద్ద సమస్యలను సృష్టిస్తే చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు వెల్లడించారు. అందరం కలిసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ పూర్తి చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికలకు విధులు నిర్వహించే అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.